
మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

డిసెంబరు, 2021 సంపుటి 11, సంచిక 7

www.namastenri.net




## తెలుగు రాష్ట్రాల్లో ఆటా వేడుకలు

3వ పేజీలో...



బిపిన్ రావత్‌కు నివాళులు 4వ పేజీలో...



కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రారంభం 5వ పేజీలో...



రిలీజ్‌కు రెడీ 12వ పేజీలో...



SAMOOHA PROJECTS PVT LTD
SAMOOHA PHARMA VALLEY
PHARMA CITY, HYDERABAD
OFFER PRICE
₹3999/-
per Sq YD
Including Maintaince & Club House
SAMOOHA PROJECTS
OUR PROJECTS :
SAMOOHA GREEN PHARMA ONE
SAMOOHA PHARMA VALLEY
SAMOOHA GOLDEN GATE
SAMOOHA PHARMA VILLAGE
SAMOOHA VAARI SONTHILLU
SAMOOHA PHARMA AVENUE
+91 9652659730 / +91 7780698936
www.samoohaprojects.com

# తెలుగు రాష్ట్రాల్లో ఆటా వేడుకలు

అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను డిసెంబర్ 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. తెలుగు భాష, సాంస్కృతిక, సంప్రదాయాలు, పండుగలు, సాంస్కృతిక, సాంఘిక కార్యక్రమాలను రూపకల్పన చేసి అమెరికా దేశంలో వివిధ రాష్ట్రాలలో నివసిస్తున్న తెలుగు వారి నందరిని ఒక వేదికపైకి చేర్చి తెలుగువారికి ఒక గొప్ప మాతృ సంస్థగా ఆటా నిలిచింది. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినా రోడ్డు ప్రమాదాలు, గృహములలో జరిగే ఆకస్మిక ప్రమాదాలు, కళాశాలలో ఏమైనా చిక్కు సమస్యలు వస్తే పెద్దదిక్కుగా అండగా నిలబడడము, ఎలాంటి ఆపద సమయాలలో అయినా ఆటా కార్యవర్గ అప్రమత్తంగా ఉండి సహాయం చేయడం, అమెరికా దేశం జీవన విధానంలో ఉన్నటువంటి చట్టబద్ధమైన నిబంధనలు, కట్టుదిట్టాలు వీటి వల్ల ఎంతో జాగ్రత్త అవసరం, అందుకు అనుగుణంగా ఇమిగ్రేషన్ పరంగా వ్యాపార పరంగా, వైద్యం పరంగా, పన్నులు ఆయా వృత్తులలో ఉత్తీర్ణులైన లాయర్స (టాక్సెస్)) డాక్టర్, సిపిఎస్.ప్ వ్యాపార వేత్తలు ఇలా ఎంతో మంది నిపుణులతో సలహాలు, సూచనలు ఇవ్వడం ఎప్పటికప్పుడు నిరంతరంగా ఈ సేవ కొనసాగుతూ ఉంది మన తెలుగు వారికి మాత్రమే. కాకుండా అమెరికా నివాసులందరికి రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, హోమ్ లెస్ వారికి అన్నదానాలు, సేవారంగములో, రక్షణారంగములో ఉన్నవారికి కృతజ్ఞతగా ఫుడ్ డ్రైవ్ లాంటి కార్యక్రమాలు, అమెరికాలో పుట్టిపెరిగే మన తరువాతి తరం వారికోసం శాస్త్రీయా, సంగీతం, లలితకళ, జానపదం,సాహిత్య కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, విద్యకి సంబందించిన ప్రవేశ పరీక్షలు, టెక్నాలజీ శిక్షణ, యోగా లాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతూ కానసాగుతుంది.

మహిళా కార్యక్రమాలు, బాగా చదువుకునే వారి కోసం స్కాలర్షిప్స్, వివిధ రంగాలలో నైపుణ్యత కలిగినవారికి సన్మాన కార్యక్రమాలు ఎన్నో నిరంతరంగా చేస్తూ ఉంది. రెండు సంవత్సరాలకొకసారి ఆటా మహాసంబరాలు అమెరికా దేశంలో పెద్ద ఎత్తున ఆట సంస్థ జరుపుతుంది మాతృ భూమి నుండి అన్ని రంగాలకు సంబంధించిన ఎంతో మంది దిగ్గజాలను అతిథులుగా ఆహ్వానిస్తుంది అన్నిటి కాన్న తల్లి సేవ, గొప్పది. మాతృ భూమికి ఎంత చేసిన ఋణం తీర్చు కోలేము అంటూ అందుకుగాను ఆటా మహా సంబరాలను జరిపే ముందే డిసెంబర్ మాసంలో గత ఇరవై సంవత్సరాల నుండి రెండు సంవత్సరాలకు ఒక్కసారి రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామాలకు, పట్టణాలకు ఆటా సంస్థ కార్యవర్గం వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈసారి మధు బొమ్మి నేని ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఆటా వేడుకలు మరియు ఆటా సేవ డేస్ చైర్ గా బాధ్యతలు తీసుకున్నారు. అధ్యక్షులు భువనేశ్ బూజాల, ఆటా పాలకమండలి సభ్యులు, ఆటా వేడుకలు మరియు ఆటా సేవా డేస్ కో చైర్స్ శరత్ వేముల, అనిల్ బొద్దిరెడ్డి, మరికొందరు పాలకమండలి సభ్యులు, కార్యవర్గ బృందం తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో బాధ్యతతో పనులు నిర్వహిస్తూ, పెద్దమొత్తంలో దాతలుగా ఉన్నవారు వారితో పాటు తెలుగు రాష్ట్రాల స్థానికులు, మరికొంత మందిదాతలుగా వచ్చి ఈ కార్యక్రమాలకు సహాయపడు తున్నారు రాబోయే సంవత్సరం జులై 1, 2022 నుండి జులై 3, 2022 వరకు అమెరికా రాజధాని అయినా వాషింగ్టన్ డీ. సివాల్టర్. ఇకన్వెన్షన్ సెంటర్ లో అధ్యక్షులు భువనేశ్ బూజల సారథ్యములో పాలకమండలి మరియు కార్యవర్గ బృందం అంతా కలిసి నిర్వహించే 17వ ఆటా మహాసభలు మరియు యువ సమ్మేళనం జరిపే ముందు మాతృదేశములో ఆటా సేవ్ డేస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 5 నుంచి 25 వరకు సేవా కార్యక్రమాలు ఆటా సంస్థ కొనసాగిస్తుంది. డిసెంబర్ 6న వనపర్తిలో వె ట రీ్న వీ






వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. డిసెంబరు 7న నల్గొండలో వైద్య శిబిరం, డిసెంబర్ 8 మరియాల్, భువనగిరిలో ఆర్యోగ మరియు నేత్రశిబిరం కార్యక్రమం నిర్వహిస్తారు. డిసెంబరు −0న హైదరాబాద్‌లో అనాథ ఆశ్రమంను సందర్శించి, అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు. డిసెంబరు 11న హైదరాబాద్‌లో రెండు తెలుగు రాష్ట్రాల సాహితీ వేత్తలతో సాహిత్య సదస్సు నిర్వహిస్తున్నారు. డిసెంబరు 13న వరంగల్‌లో స్కూల్ ప్రాజెక్ట్ మరియు హనుమకొండలో వాగ్గేయకారుల సంగీతోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. డిసెంబరు 14న గుడిపాడు, వరంగల్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ మరియు ఆరోగ్య శిబిరం నిర్వహిస్తారు. డిసెంబర్ 15న కడ్తాయి, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి, నాగర్ కర్నూల్‌లో స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 16న వేలుపల్లి, దత్తాయిపల్లి, యాదాద్రిలో స్కూల్‌లో రేనోవేషన్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్., డిసెంబర్ 18న తిరుపతిలో ఆటా సాంస్కృవృతిక కార్యక్రమం, డిసెంబర్ 21న వైజాగ్‌లో బిజినెస్ కాన్ఫరెన్స్, డిసెంబరు 22న హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్ సెమినార్ నిర్వహిస్తారు. 23న చిట్యాల, నల్గొండలో కాన్సర్ స్క్రీనింగ్, హైదరాబాద్‌లో బిజినస్ కాన్ఫరెన్స్. డిసెంబర్ 23న జాలు కాలువ, నల్గొండలో అంగన్వాడీ బిల్డింగ్ ప్రారంభోత్సవం, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ డొనేషన్ కార్యక్రమం. ఆటా వేడుకలలో భాగంగా ఆటా నాదం పాటల పోటీల కార్యక్రమాన్ని తెలుగు రాష్ట్రాల యువ గాయనీ గాయకుల కోసం అక్టోబర్ నుండి నవంబర్ వరకు ఆన్‌లైన్‌లో ఆటా సంస్థ ఘనంగా నిర్వహించి నలుగురు ఉత్తమ గాయనీ గాయకులను ఎన్నుకుంది డిసెంబర్ 26, 2021న రవీంద్రభారతి హైదరాబాద్‌లో ఆటా వేడుకల మహోత్సవం శాస్త్రీయ, జానపద, సినీ సంగీత మరియు నృత్య సంస్కృవృతిక వైభవాలు, ఆటా నాదం విజేతలకు గుర్తింపు అవార్డులు, వివిధ రంగాలలోని నిపుణులకు సత్కర్యాలు, జీవిత సాఫల్య పురస్కారాలు వంటి కార్యక్రమాలు జరుగుతాయని భువనేశ్ బూజాల ఆటా అధ్యక్షులు, మధు బొమ్మినేని, ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఆటా వేడుకలు మరియు ఆటా సేవ్ డేస్ చైర్ అనిల్ బొద్దిరెడ్డి, ఆటా సేవ్ డేస్ కో చైర్స్, శరత్ వేముల, ఆటా సేవా డేస్ కో చైర్స్ ఆటా పాలకమండలి సభ్యులు తెలిపారు.



# బిపిన్ రావత్‌కు నివాళులు అర్పించిన సాయి దత్త పీఠం



హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన భారత త్రివిధ దళాధిపతి బిపిన్ రావత్‌కు న్యూజెర్సీలో సాయి దత్త పీఠం నివాళులు అర్పించింది. న్యూజెర్సీ ఎడిసన్‌లో శ్రీ శివ, విష్ణు ఆలయంలో బిపిన్ రావత్ చిత్రపటం ముందు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించింది. బిపిన్ రావత్‌తో పాటుగా సైన్యంలో సేవలందించిన కల్నల్ (రిటైర్డ్ ) వీరేంద్ర ఎస్ తవాతియా, రావత్ తో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. వీర సైనికులకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా సాయి దత్త పీఠం నిర్వాహకులు రఘు శర్మ శంకరమంచి, న్యూ జెర్సీ పబ్లిక్ యుటిలిటీస్ చైర్మన్ ఉపేంద్ర చివుకుల, మాతా రాజ్యలక్ష్మి (స్పిరిట్యుయల్ గురు, కమ్యూనిటీ లీడర్), సాయి దత్త పీఠం బోర్డు సభ్యులు, ఆలయ భక్తులు, మాతృభూమి కోసం బిపిన్ రావత్ చేసిన సేవలను గుర్తు చేశారు. హెలికాప్టర్ ప్రమాదంలో బిపిన్ రావత్, వారి సతీమణి మధులికతో పాటు మిగిలిన సైనికులకు కూడా అందరూ నివాళులు అర్పించారు. బిపిన్ రావత్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు రఘు శర్మ శంకరమంచి తెలిపారు.

# రైళ్లలో హోస్టెస్ సేవలకు రైల్వే శాఖ సన్నాహాలు

భారతీయ రైల్వే ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను ఇవ్వడంతోపాటు, వారికి తగిన సేవలను అందించేందుకు వీలుగా విమానాల్లో ఉన్న ట్లుగా ట్రైన్ హోస్టెస్‌లను త్వరలో ఏర్పాటు చేయనుందని ఐఆర్‌సీటీసీ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. త్వరలో తమ ప్రీమియం తరగతి రైళ్లలో రైలు హోస్టెస్ విధులను ప్రవేశపెట్టొచ్చని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యం, సేవ కోసం రైలు హోస్టెస్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. శతాబ్ది ఎక్స్‌ప్రెస్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, గతిమాన్ ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్‌ప్రెస్, దురంతో ఎక్స్‌ప్రెస్ వంటి సుదూర ప్రీమియం రైళ్లలో ఈ సేవలను ప్రారంభించే అవకాశం లేదని తెలిపారు. పగటి వేళల్లోనే వీరు సేవలు అందిస్తారు. విమానంలో ఎలా అయితే హోస్టెస్‌లు వ్యవహరిస్తారో.. రైళ్లలోనూ అలాగే ఉంటారు. వీరికి ప్రత్యేకమైన శిక్షణ కూడా అందిస్తారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు రైల్వే హోస్టెస్‌లు అందిస్తారని వివరించారు. ప్రయాణికులు ఎక్కడానికి, దిగడానికి అలాగే వారి సీట్లకు ఆహారం, పానీయాలను పంపిణీ చేయడానికి సహాయపడుతారని పేర్కొన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం, సేవ కోసం నియమించబడే హోస్టెస్‌లు కేవలం మహిళలే కాదని.. పురుష హోస్టెస్‌లు కూడా ప్రీమియం రైళ్లలో ప్రయాణికులకు సేవలు అందిస్తారని వెల్లడించారు. రైలులోని ఒక కంపార్ట్‌మెంట్‌లో ఒక మహిళ, ఒక పురుషుడిని రైలు హోస్టెస్‌గా నియమించే యోచనలో ఉన్నట్టు అధికారి తెలిపారు. 12 నుంచి 18 గంటల్లో ప్రయాణాన్ని పూర్తి చేసే రైళ్లలో మాత్రమే రైలు హోస్టెస్‌లను నియమిస్తామని ఆయన చెప్పారు. ఐఆర్‌సీటీసీ ఈ పథకం చాలా చర్చనీయాంశంగా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ వ్యవస్థ ఏర్పాటు చేసిన కొన్ని రైల్స్‌లో మంచి స్పందన కనిపిస్తోందన్నారు.



# పంజాబ్ ఎన్నికలకు సై అంటున్న కేజ్రీవాల్

అన్నీ పార్టీలకంటే ముందుగానే పంజాబ్ ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ రెడీ అవుతోంది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలకు సంబంధించి ఇప్పుడే అభ్యర్థులను ప్రకటించి సంచలనం రేపింది. ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ తరపున పంజాబ్ ఎన్నికల్లో పోటీ చేసే 30 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను రిలీజ్ చేశారు. ఈ అభ్యర్థుల్లో 2015లో కోట్కపుర, బేహబల్ కలన్ ఫైరింగ్ కేసులను దర్యాప్తు చేపట్టి.. సిట్‌కు నేతృత్వం వహించిన పంజాబ్ మాజీ పోలీసు ఆఫీసర్ కున్వార్ విజయ్ ప్రతాప్ సింగ్ కూడా ఉన్నారు. ఏప్రిల్‌లో వలంటరీ రిటైర్‌మెంట్ ప్రకటించిన ప్రతాప్.. అనంతరం ఆప్‌లో చేరారు. ఇప్పటికే 10 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆప్ ప్రకటించగా.. వీరంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలే. ప్రతాప్ సింగ్‌కు అమృత్‌సర్ ఉత్తర నియోజకవర్గం టికెట్‌ను కేటాయించింది పంజాబ్ ఆప్ పార్టీ. అదేవిధంగా పంజాబీ సింగర్ అన్మోల్ గగన్ మన్ ఖరర్, బల్కర్ సింగ్ సిద్ధు రామ్‌పుర ఫుల్ నుండి పోటీ చేస్తున్నారు. గత నెలలో కాంగ్రెస్ గూటి నుండి ఆప్‌లోకి చేరిన రామ్ భల్‌కు గుర్దాస్‌పూర్ టికెట్ కేటాయించింది. పంజాబ్ మాజీ మంత్రి సేవా సింగ్ సెఖ్వాన్ కుమారుడు జగ్రూప్ సింగ్ ఖ్వాదియాన్ నుండి బరిలోకి దిగుతున్నారు. వీరితో పాటు పలువురు అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన నియోజకవర్గాలను ప్రకటించింది. మొత్తం మీద ఎన్నికలకు ఇంకా షెడ్యూల్ విడుదల కాకుండానే ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులను చకచకా ప్రకటించేయడం విశేషం.



# కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రారంభం





కాశీ.. భారత సంస్కృతిక రాజధాని అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ విశ్వనాథ్ కారిడార్‌ను ప్రారంభించి మాట్లాడారు. కాశీలో ప్రతి రాయి శివుడే.. కాశీకి సేవ చేయడం అనంతం.. అందరికీ కాశీ విశ్వనాథుడి ఆశీస్సులు ఉండాలన్నారు. భారతీయ సనాతన సంప్రదాయాలకు ప్రతీక వారణాసి అన్నారు. భారత్‌లో భక్తిని ఢీకొనే శక్తి దేనికీ లేదన్నారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన సమయం ఆసన్నమైందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం విశ్వనాథ ఆలయంలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేశామన్నారు. నేటి భారత్.. కోల్పోయిన వైభవాన్ని అందుకుంటోందన్నారు. చోరీకి గురైన అన్నపూర్ణ విగ్రహం మళ్లీ వందేళ్ల తర్వాత ఇండియాకు వచ్చిందన్నారు. దేశం కోసం మీరంతా మూడు సంకల్పాలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛత, సృజన్, ఆత్మ నిర్భర్ భారత్ కోసం నిరంతరం ప్రయత్నం చేశాలని మోదీ అన్నారు. స్వచ్ఛత జీవన శైలి కావాలన్నారు. దేశం అభివృద్ధి ఎంత సాధించినా.. స్వచ్ఛత చాలా కీలకం అన్నారు. ఆత్మ నిర్భర భారత్ చాలా అవసరం అన్నారు.

విశ్వనాథుడి ప్రియదినం సోమవారం అని.. దశమి తిథి..ఇక్కడ కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. విశ్వనాథ ధామం అకల్పనీయ రీతిలో వెలిగిపోతోందన్నారు. ఈ క్షేత్రాన్ని పునస్థాపితం చేస్తున్నామన్నారు. కాశీ అవినాశిని అని, ఇక్కడ ఒకటే సర్కార్ ఉంటుందని, ఎవరి చేతుల్లో ఢమరుకం ఉంటుందో, వారి సర్కారే ఇక్కడ నడుస్తుందని మోదీ అన్నారు. శివుడి ప్రసన్నతలేనిదే ఇక్కడకు ఎవరూ రాలేనన్నారు. ఇక్కడ ఏది జరిగినా.. అది మహాదేవుడి ఇచ్ఛతోనే జరుగుతందన్నారు. ఇక్కడ జరిగిందంతా కూడా ఆ మహాదేవుడే చేశారన్నారు. ఔరంగజేబు అత్యాచారాలు.. అతని ఆకతాయి పనులకు సాక్ష్యాలన్నారు. ఇక్కడి సభ్యతను తల్వార్‌తో మార్చాలనుకున్నాడని, సంస్కృతిని నాశనం చేయాలనుకున్నాడని, కానీ ఈ భూమి మట్టి మిగితా ప్రపంచంతో వేరైందన్నారు. ఇక్కడకు ఔరంగజేబు వస్తే, అప్పుడు శివాజీ కూడా ఎదురు నిలబడుతారన్నారు. సాలార్ మసూద్ ఇటు వైపు వస్తే.. రాజా సుహల్‌దేవ్ లాంటి వీర యోధులు శక్తి చాటుతారన్నారు. ఆంగ్లేయుల పాలన సమయంలోనూ వారెన్ హేస్టింగ్‌కు కాశీవాసులు ఎటువంటి దుస్థితి పట్టించారో గుర్తు తెచ్చుకోవాలన్నారు.

కాశీకి రావడానికి నేటి తరం వాళ్లు గర్వంగా ఫీలవుతారన్నారు. ఇది ప్రాచీన, ఆధునిక సంస్కృతల మేళవింపు అన్నారు. కొత్త చరిత్రను సృష్టించామన్నారు. దీన్ని వీక్షించడం మన అదృష్టమన్నారు. బనారస్‌కు విశ్వాసంతో వచ్చానన్నారు. ఇక్కడ ప్రజలపై విశ్వాసంతో వచ్చినట్లు చెప్పారు.

మోదీ కాశీ పర్యటనలో భాగంగా జ్యోతిర్లింగ క్షేత్రం కాశీలోని గంగా నదిలో పుణ్య స్నానం



ఆచరించారు. లలితా ఘాట్ వద్ద మోదీ జలతర్పణం చేశారు. గంగా మాతకు పుష్పాలు అర్పించారు. సూర్య భగవానుడికి పూజలు చేశారు. మంత్రోచ్ఛరణ చేస్తూ గంగాదేవికి సమర్పణ చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వివేకానంద క్రూజ్‌లో గంగా హారతిని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పాల్గొన్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.



# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:11 December: 2021 Issue: 7



Editor, Printer, Publisher
**Subba Rayudu**
mahacityeditor@gmail.com

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


## ఐటీ రంగంలో హైదరాబాద్‌కు తిరుగులేదు: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ నగరం నలువైపులా ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయని, ఐటీ రంగంలో హైదరాబాద్‌కు తిరుగులేదని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఉప్పల్ అబాకస్ ఐటీ పార్క్‌లో సాలిగ్రామ్ టెక్ స్మార్ట్ ఐటీ కంపెనీ నూతన కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఐటీ రంగాన్ని హైదరాబాద్‌లో అన్ని వైపులా విస్తరించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం లుక్ ఈస్ట్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగా ఉప్పల్ కారిడార్‌లో అనేక ఐటీ పరిశ్రమలు నెలకొల్పుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు.

## అరచేతిలో కోవిడ్ సమాచారం ఇచ్చేలా వెబ్‌సైట్ ఆవిష్కరణ

ఒమిక్రాన్ ప్రతి ఒక్కరిని భయపెడుతున్నది. రెండు డోసులు వేసుకున్నా, టెస్టుకు సంబంధించిన సరైన పత్రాలను చూపితేకానీ కొన్ని దేశాలు అనుమతించడం లేదు. అయితే గతంలో కొవిడ్-19కి సంబంధించిన ట్రాకింగ్ ఆన్‌లైన్ సమాచారం కోసం కొన్ని వెబ్‌సైట్లు వచ్చినా, అవి అంతగా పని చేయలేవు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఐఐటీ హైదరాబాద్ పరిశోధన బృందం సభ్యులు కొత్తగా covid19tracker.in వెబ్‌సైట్‌కు రూపకల్పన చేశారు. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పూర్తిస్థాయి కొవిడ్ సమాచారాన్ని పొందుపర్చారు. అంకెలే కాకుండా గ్రాఫ్‌తో కూడిన సమాచారాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. ఈ వెబ్‌సైట్‌ను వర్చువల్ కాలింగ్ ద్వారా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీఎస్ మూర్తి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సైట్ రూపకల్పనకు కృషి చేసిన ప్రొఫెసర్లు ఎం విద్యాసాగర్, భీమార్జున్‌రెడ్డితోపాటు వారి బృంద సభ్యులను మూర్తి అభినందించారు.







## అపోలో టెలీహెల్త్‌కు ఐఎస్‌వో గుర్తింపు

అపోలో టెలిహెల్త్ సంస్థకు ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఐఎస్‌వో 13131:2021 గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అపోలో చైర్మన్ డా. ప్రతాప్.సీ.రెడ్డి, అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సంగీతారెడ్డి, అపోలో టెలిహెల్త్ సంస్థ సీఈవో విక్రమ్ తప్లూ ఈ మేరకు తెలిపారు. బ్రిటన్‌కు చెందిన బ్రిటిష్ స్టాండర్డ్స్ ఇనిస్టిట్యూషన్(బీఎస్ఐ) అందించే ఐఎస్‌వో 13131 గుర్తింపు అపోలో టెలిహెల్త్ సంస్థకు దక్కడం ఆనందంగా ఉందని అపోలో గ్రూప్ చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో నివాసం ఉంటున్న సుమారు 1.35 కోట్ల మంది వినియోగదారులకు టెలీహెల్త్ సేవలు అందించామని వివరించారు. ఈ రంగంలో అత్యంత నాణ్యమైన సేవలకు గుర్తింపుగా ప్రపంచంలోనే తొలిసారిగా తమకు ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించడం ఆనందంగా ఉ ందన్నారు.

## అడవుల్లో పచ్చదనంకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ అటవీకరణ నిధుల (కంపా)తో చేపడుతున్న అటవీ పునరుద్ధరణ పనుల కారణంగా అడవులు మళ్లీ పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి జిల్లాలో 29,545 హెక్టార్ల విస్తీర్ణంలో 84 బ్లాకులలో విస్తరించిన అటవీ ప్రాంతంలో దాదాపు 474 హెక్టార్లలో అటవీ పునరుద్ధరణ పనులను కొనసాగిస్తున్నది. ఇబ్రహీంపట్నం, కందుకూరు, ఆమనగల్, శంషాబాద్, మంఖాల్, గున్గల్ అటవీ రేంజ్ పరిధిలో ప్రత్యామ్నాయ అటవీకరణ, అటవీ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. గున్గల్ అటవీ రేంజ్ పరిధిలో 160 హెక్టార్లలో, గుమ్మడవెల్లి, మాదాపూర్ రేంజ్‌లో 105 హెక్టార్లలో, పద్మల్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో 70 హెక్టార్లలో, కొత్వాల్‌గూడ, మల్కారంలో 82 హెక్టార్లలో, పల్లెగూడ రిజర్వు ఫారెస్ట్‌లో 57 హెక్టార్లలో అటవీశాఖ మొక్కలు నాటింది. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి ఖాళీల్లో కొత్త మొక్కలను పెడుతున్నారు. అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కందకాలు, చైన్‌లింక్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. గట్లపైన గచ్చకాయ చెట్లను పెంచారు. చెక్‌డ్యామ్‌లు, వర్షంనీటి నిల్వకోసం కందకాల తవ్వకం, నర్సరీల పెంపు ద్వారా అటవీ సాంద్రత పెరిగింది.



# విశాఖలో ఎపెడా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయండి

## కేంద్రానికి వై.ఎస్.జగన్ విజ్ఞప్తి



ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించేందుకు వీలుగా విశాఖపట్నంలో వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎపెడా) ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌కు లేఖ రాశారు. ఏపీ ప్రధానంగా వ్యవసాయాధారిత రాష్ట్రమని, 62 శాతం జనాభా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన ఆహార ధాన్యాల పంట వరితో పాటు పత్తి, మొక్క జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యాలు పెద్ద ఎత్తున సాగవుతున్నాయని వివరించారు. ఈ దృష్ట్యా ఎగుమతులను ప్రోత్సహించేందుకు ఊతమివ్వాలని కోరారు. రాష్ట్రంలో 17.84 లక్షల హెక్టార్లలో సాగవుతున్న ఉద్యాన పంటల ద్వారా 312.34 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి వస్తోంది. దేశంలోనే పండ్ల ఉత్పత్తిలో, మిరప, కోకో, నిమ్మ, ఆయిల్ పామ్, బొప్పాయి, టమాటో ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. జీడిపప్పు, మామిడి, బత్తాయిసాగులో 2వ స్థానంలో ఉంది. అలాగే పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రం అపారమైన ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి ఉంది. సముద్ర చేపలు, లోతట్టు చేపల ఉత్పత్తిలో అగ్రగామిగా కూడా రాష్ట్రం ఉంది. అలాగే రాష్ట్రం నుంచి బియ్యం, మామిడి, అరటి, నిమ్మ, జీడిపప్పు, మిరప, పసుపు, వెజిటబుల్ ఆయిల్స్, కాఫీ, చక్కెర, పాల ఉత్పత్తులు, పొగాకు ఉత్పత్తులతో పాటు ఆక్వా ఫీడ్, ఘనీభవించిన రొయ్యల ఎగుమతులను మరింత పెంచే అవకాశం ఉన్నందున విశాఖలో ఎపెడా ప్రాంతీయ కార్యాలయ ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని జగన్ ఆ లేఖలో కోరారు.



# ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి: సీఎం జగన్



ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బోర్ల కింద వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుఅయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీని కోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగు చేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతో పాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సీఎం వైఎస్ జగన్ అన్నారు. అలాగే సేంద్రీయ, ప్రకృతిసేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి, రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యామ్నాయంగా సేంద్రీయ పద్ధతులద్వారా పంట సాగును ప్రోత్సహించాలన్నారు.




# తానా ఫేట్ ఫార్మసీ ఆధ్వర్యంలో కోవిడ్ టీకా కార్యక్రమం విజయవంతం

కరోనా మహమ్మారి నివారణలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) మరియు ఫేట్ ఫార్మసీ ఆధ్వర్యంలో కోవిడ్ నివారణ కోసం తెలుగు వారికి కరోనా టీకాలను అందించారు. తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, తానా బృందం సారథ్యంలో టీకా సేవల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబరు 3, నవంబరు 14, నవంబరు 27, డిసెంబరు 4వ తేదీలలో తెలుగువారి కోసం పిల్లలు(5 సం. నుండి 11 సం. వరకు), పెద్దలు, భారతదేశం నుంచి వచ్చిన తల్లిదండ్రులకు ఫైజర్, మోడార్నా, జాన్సన్,జాన్సన్ కోవిడ్ టీకాలు ఇచ్చారు. ఆరోగ్య బీమా ఉన్నా, లేకపోయినా 1,200 పైచిలుకు టీకాలను అందించడం జరిగింది. కోవిడ్ టీకా కోసం వచ్చిన వారందరూ తానా, ఫేట్ ఫార్మసీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన మంచి కార్యక్రమాలతో అన్నిసంస్థలతో కలిసి పని చేసేందుకు తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. రాబోయేకాలంలో మరిన్ని జన ప్రయోజనకరమైన కార్యక్రమాలను తానా అధ్యక్షులు అంజయ్య చౌదరిలావు సహకారంతో మీముందుకు తీసుకువస్తామని తెలిపారు. కోవిడ్ టీకా కార్యక్రమంలో తానా కార్యవర్గ బృందం మురళీ వెన్నం, శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, రాజేష్ అడుసు మిల్లి, సాంబదొడ్డ, పరమేష్ దేవినేని, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, కళ్యాణి తాడిమేటి, మధుమతి వైశ్యరాజు, దీప్తి సూర్యదేవర, చంద్రపోలీస్, ప్రమోద్ నూతేటి, చినసత్యం వీర్నపు, శ్రీదేవి ఘట్టమనేని, లెనిన్ వీరా, గణేష్ నెలజుల, వెంకట్ బొమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫేట్ ఫార్మసీ అధినేత హరి చింతపల్లితో పాటు వారి బృందం ఎంతో శ్రమించి వ్యాక్సిన్ కోసం వచ్చిన ప్రతిఒక్కరికి టీకాలు అందించారు.






# తానా మెగా కేన్సర్ వైద్య శిబిరం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో చాగల్లు కాకతీయ కల్యాణ మండపంలో ఉచిత మెగా కేన్సర్ వైద్య శిబిరం జరిగింది. సుమారు 410 పైచిలుకు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ మాట్లాడుతూ గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో గ్రామీణుల ఆరోగ్యం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని, వారికి తానా తరుపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ చాగల్లు నివాసి ప్రవాసాంధ్రుడు విద్యాధర్ గారపాటిని ఆదర్శంగా తీసుకుని గోదావరి జిల్లాల ఎన్నారైలందరూ విద్యావైద్య రంగాల్లో కృషి చేయాలనీ, వారికి రాజకీయాలకి అతీతంగా అందరూ సహకరిస్తామని తెలిపారు. మాజీ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడతూ ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ఉభయ గోదావరి జిల్లాల్లో కేన్సర్ బాధితులు ఎక్కువగా ఉండటం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఇటువంటి శిబిరాలవల్ల ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకి ఎంతో ఉపయోగకరమని, వీటి వాల్ల కేన్సర్ పట్ల అవగాహన కూడా పెరుగుతుందని చెప్పారు. వైద్యులు సూచించే జాగ్రత్తలు పాటిస్తూ జీవన విధానంలో మార్పులు చేసుకుని క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలు తమని తాము కాపాడుకోవాలని సూచించారు. తానా ఫౌండషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటి తాము విదేశాల్లో స్థిరపడినా మనసు ఎప్పుడు పుట్టిన ఊరిమీదే ఉంటుందని తెలిపారు. అందుకే పుట్టిన గ్రామంలో సేవ చేసే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో చాగల్లులోనే కాకుండా మిగతా ప్రాంతాల్లో కూడా తానా, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ సహకారంతో విద్యా, ఆరోగ్య అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కేన్సర్ లక్షణాలు ఉన్నవారికి అవసరమైన ఖరీదైన పరీక్షలు గ్రేస్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందచేస్తామని తెలిపారు. షుగర్, ఆర్థోపెడిక్ , బిపి జనరల్ విభాగాలలో అవసరమైన వారికి మందులు అందజేశారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ ఫౌండింగ్ మెంబెర్ డా. చినబాబు సుంకవల్లి ఆధ్వర్యంలో పదిమంది వివిధ రంగాల విద్య నిపుణులు , సుమారు 20 మంది విద్య సిబ్బంది పాల్గొన్నారు.






# తాల్ క్రిస్మస్ సంబరాలు




తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) డిసెంబర్ 4న వర్చువల్ పద్ధతిలో క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లండన్ మరియు యూకేలోని ఇతర ప్రాంతాల్లోని చర్చిలకు సంబంధించి సుమారు 100 మంది తెలుగువారు మరియు తాల్ సభ్యులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వందలాది తెలుగువారు ఈ కార్యక్రమాన్ని యూట్యూబ్, ఫేస్ బుక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ స్టీఫెన్ టీమ్స్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. గత 15 సంవత్సరాలకు భిన్నంగా తాల్.. గత ఏడాది, ఈ సంవత్సరం కోవిడ్19 ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిర్వహించిన సేవా, సాంస్కృతిక కార్యక్రమాలను కొనియాడారు. తాల్ వైస్ చైర్మన్ రాజేష్ తోలేటి మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తాల్ గురించి ప్రస్తావిస్తూ.. గత 16 సంవత్సరాల నుంచి తెలుగు భాష మరియు సంస్కృతిని లండన్‌లోని తెలుగు సమాజానికి అందించే సదుద్దేశంతో కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ఈ క్రిస్మస్ సంబరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన రవి మోచర్ల, జమీమా రత్నాకర్ దార, జస్టిన్, కారోల్, డానియల్ విక్టర్ తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. బ్రదర్ డేవిస్ పెనియల్ క్రిస్మస్ ఆరాధనతో కార్యక్రమం ఆరంభించారు. రెవరాండ్ పాల్, పాస్టర్ డొమినిక్, బ్రదర్ డానియల్ ఇతర చర్చి నాయకులు, పెద్దలు పాల్గొని యేసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు క్విజ్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. లండన్, యూకే తదితర ప్రాంతాలకు చెందిన తల్లిదండ్రులు.. వారి పిల్లలతో క్రిస్మస్ పాటలను పాడించి వీక్షకులను ఆనందపరిచారు. ఇదిలా ఉంటే.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా భారత దేశపు "కల్వరి లవ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్" నుంచి రెవరాండ్ డాక్టర్ జో మధు మరియు రెవరాండ్ డాక్టర్ వీణ జెస్సి పాల్గొన్నారు. కరోనా కారణంగా మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ వేడుకల్లో తాల్ ట్రస్టీలు నవీన్ గాదంసేతి, కిషోర్ కస్తూరి, గిరిధర్ పుట్లూర్, అనిల్ అనంతుల, అనితా నోముల తదితరులు తమ సహకారాన్ని అందించారు.

# తిరుపతిలో తానా పుస్తక మహోద్యమం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, తిరుపతి సిటీ చాంబర్ సంయుక్త నిర్వహణలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తానా పుస్తక మహోద్యమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయిన తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ "తెలుగు పుస్తకాలను కొని, బహుమతులుగా అందించి, పుస్తకాలను చదివే సంస్కృతిని ప్రోత్సహించడానికి సాహిత్య చరిత్రలోనే అపూర్వంగా తానా పుస్తక మహోద్యమం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము." అన్నారు

"తెలుగు భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడం కోసం, మానవ వికాసం కోసం ఉపయుక్తమయ్యే పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడానికి ఈ విధంగా పుస్తక మహోత్సవాన్ని నిర్వహిస్తున్న తానా సంస్థ వారికి ధన్యవాదాలు. అందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలి" అని యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. రాజారెడ్డి అన్నారు. సాహిత్య వేదిక సమన్వయకర్త, శత శతక కర్త శ్రీనివాస్ చిగురుమళ్ళ మాట్లాడుతూ "తెలుగు భాష, సాహిత్యాలను పరిపుష్టం చేసుకోవడం కోసం, పుస్తకాలు కొని చదివే సంస్కృతిని ప్రోత్సహించటం ఒక మంచి మార్గం. పుస్తకాలు కొని చదివే వారు ఉంటేనే కవులు, రచయితలు మరింత ఉత్సాహంగా రచనలు చేయగలరని అందుకే ఈ ఉద్యమాన్ని తల పెట్టాము" అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ ఈదర యు.ఎస్.ఎ, తుడా- తిరుపతి ఉపాధ్యక్షులు హరికృష్ణ సూర్యదేవర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీహరి, పత్రికా సంపాదకులు ఏ. గిరిధర్, ఆయుబ్ ఖాన్, వై. షణ్ముగం, హరి, గిరి, శివ, విద్యావేత్త వాసు తెలుగు పుస్తకాలను వివిధ కళాశాలల విద్యార్థులకు అతిథులు బహుమతులు గా అందజేశారు.

# అమెరికాలో గుర్తింపు కలిగిన విశ్వవిద్యాలయాలనే ఎంపిక చేసుకోవాలి




ఉన్నత చదువుల కోసం అమెరికా వచ్చే తెలుగు రాష్ట్రాల విద్యార్థులు గుర్తింపు కలిగిన విశ్వవిద్యాలయాలనే ఎంపిక చేసుకోవాలని తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి సూచించారు. ఇన్ఫోతానాకు మెయిల్ పెట్టి వీటి సమాచారం పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులు ఏ ప్రాంతానికి ఉన్నత విద్య కోసం వస్తున్నారో అక్కడ తర్వాత చదువులకూ వేలమంది వస్తున్నారు. మంచి పరిణామం అమెరికన్ మెయిన్ స్ట్రీమ్‌లో మెరుగైన అవకాకాశాలు దక్కించుకునేందుకు ఇలాంటి వారి అవకాశం ఉంటుందని నా అభిప్రాయం. ఉపాధి విషయంలో కంప్యూటర్ రంగమే ముందంజలో ఉంది అని పేర్కొన్నారు. అమెరికా చట్టాలు కఠినంగా ఉంటాయని, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పలువురు జలక్రీడలు, ఈత తదితర ఘటనల్లో ప్రమాదాల బారి పడుతున్నారని, ఈ నేపథ్యంలో వారికి పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇమిగ్రేషన్ మార్పులపై వెబినార్ సేవలు అందిస్తున్నామని 24 గంటలూ సహాయపడేలా ఇమిగ్రేషన్ ఫోరాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. ఇటీవల ప్రారంభించిన ఈ- గ్లోబల్ తానా హెల్త్ కేర్ కార్యక్రమానికి అద్భుత స్పందన లభిస్తోందన్నారు.




# డల్లాస్ లో 'సిరివెన్నెల' కి అశ్రునివాళి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), ఆటా, నాటా, నాట్స్, టి.టి.ఎ మరియు టాంటెక్స్ ఆద్వర్యంలో పద్మశ్రీ చేంబోలు "సిరివెన్నెల" సీతారామశాస్త్రి గారికి డాలస్ లోని సాహితీమిత్రులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కార్యక్రమాన్ని ప్రారంభించి అందరం ఇలా "సిరివెన్నెల" గారి సంతాపసభలో కలుసుకోవడం బాధాకరం అన్నారు. వారు సినీ, సాహిత్య రంగానికి చేసిన కృషి మరువలేనిదని, వారి ఆత్మకి శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పివి విగ్రహం ఏర్పాటుపై చర్చలు


అట్లాంటాలో దివంగత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు విగ్రహం ఏర్పాటువిజయమై ఇటీవల జరిగిన సన్నాహక సమావేశానికి పీవీ శత జయంతి ఉత్సవ కమిటీ సభ్యుడు మహేశ్ బిగాల హాజరయ్యారు. ఈ క్రమంలో అట్లాంటాలో రెండు మూడు ప్రదేశాలలో స్థల పరిశీలన జరిగిందని, పీవీ విగ్రహాన్ని వచ్చే వారంలో అమెరికాకు పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మొట్ట మొదటి విగ్రహం అట్లాంటాలో ఏర్పాటు చేస్తున్నందుకు అక్కడ వున్న అన్ని సంఘాల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేసారు. తెలంగాణా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, పీవీ కమిటీ చైర్మన్ కేశవరావుకు, పీవీ కమిటీ సభ్యులు ఎన్నారై కన్వీనర్ మహేష్ బిగాలను అభినందించారు. అన్ని సంఘాలు కూడా ముందుకు వచ్చి పీవీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేసేందుకు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రతినిధులు ముక్త కంఠంతో చెప్పారు.



# యుఏఈ జాతీయ దినోత్సవ వేడుకలు

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశం 50వ జాతీయ దినోత్సవాన్ని ప్రవాస భారతీయులు కూడ ఘనంగా జరుపుకొన్నారు. దుబాయిలోని అల్ ఖూజ్ ప్రాంతంలో తెలంగాణ పిసిసి ఎన్నారై సెల్ అధ్యక్షుడు ఎస్వీ రెడ్డి అధ్వర్యంలో ఈ వేడుకల జరిగాయి. యస్వీ రెడ్డి ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన.. యు.ఏ.ఇ సమాఖ్యగా అవతరించిన గత 50 సంవత్సరాలలో సాధంచిన పురోగతి, అందులో ప్రవాస భారతీయుల పాత్ర గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లశేఖర్, సదానంద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తానా 'రాజకీయ నాయకుల సాహిత్య కోణం' విజయవంతం

తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న "నెల నెలా తెలుగు వెన్నెల" నవంబర్ 28న జరిగిన 21వ అంతర్జాల సాహిత్య సదస్సులో "రాజకీయ నాయకుల సాహిత్య కోణం" అనే అంశంపై జరిగింది. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, విజయవంతం కావడంలో కృషి చేసిన కార్యకర్తలందరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ప్రస్తుత కలుషిత రాజకీయ పరిస్థితులలో 'న బూతో న భవిష్యతి' అన్న చందంగా రాజకీయ నాయకులు ఒకరిని మించి ఒకరు బూతులు మాట్లడంలో పోటీ పడుతున్న తరుణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొని ఎటువంటి రాజకీయాలు మాట్లాడకుండా కేవలం తెలుగు సాహిత్యంపై క్లుప్త ప్రసంగాలు చెయ్యడం "న భూతో న భవిష్యతి" అన్నారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఒడుదుడుకులు, ఉద్యమాలతో పెనవేసుకుపోయిన రాజకీయ నాయకుల జీవితాలలో సాహిత్యం, కళలు అంతర్భాగమని, ఈ కార్యక్రమంలో ఇంతమంది రాజకీయ నాయకులు పాల్గొని సాహిత్య సమాలోచన చెయ్యడం చూడ ముచ్చటగా, సాహిత్య చరిత్రలో ఒక నూతన అధ్యాయంగా నమోదు అయ్యింది అన్నారు. తెలంగాణా రాష్ట్ర సమితి, ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి నిరంజన్ రెడ్డి,, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు, నాటక/కథా రచయిత షేక్ హుస్సేన్ సత్యాగ్ని,

సి.పి.ఐ జాతీయ కార్యదర్శి డా. కంకణాల నారాయణ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు (వై. ఎస్.ఆర్.సి.పి)డొక్కా మాణిక్య వరప్రసాద్, సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, భా.జ.పా (ఆం.ప్ర) అధికార ప్రతినిధి, ప్రముఖ కథా/నవలా రచయిత ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర),

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు డా. నర్రెడ్డి తులసి రెడ్డి, ఎం.బి.బి.ఎస్,

తే.దే.పా, మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలంగాణా పి.సి.సి తొలి అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య తదితరులు ఈ వేదికపై ప్రసంగించారు.

# హాంకాంగ్‌లో వేడుకగా సత్యనారాయణస్వామి వ్రతం, కార్తిక వనభోజనాలు



పవిత్ర కార్తిక మాసం సందర్భంగా హాంకాంగ్‌లోని తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వత్రం, కార్తిక వనభోజనాలు వేడుకగా సాగాయి. తెలుగు సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు జయ పీసపాటి ఆధ్వర్యంలో ఏటా హాంకాంగ్‌కు వచ్చే నూతన తెలుగు జంటలతో ఇక్కడ సత్యనారాయణస్వామి వ్రతం, వనభోజనాలు నిర్వహిస్తున్నారు. పత్రి భీమసేన తెలుగు జంటలతో సత్యనారాయణస్వామి వ్రతం చేపించారు. ఈ సందర్భంగా భీమసేన మాట్లాడుతూ.. దేశం కానీ దేశంలో తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు జయ పీసపాటి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. మన సంస్కృతి సంస్కారాలను విడిచిపెట్టకుండా సంకల్పంతో ఈ వ్రతం చేసిన నూతన జంటలకు అభినందనలు తెలిపారు. హిందూ దేవాలయ సిబ్బంది సహకారంతో నిర్వాహకులు సత్యనారాయణస్వామి వ్రతం పూజా మంటపాన్ని అందంగా అలంకరించారు.

ఈ సందర్భంగా తెలుగు సమాఖ్య వ్యవస్థాపకురాలు జయ పీసపాటి మాట్లాడుతూ.. సత్యనారాయణస్వామి వ్రతంతో పాటు, వనభోజనాల కార్యక్రమం ఏటా కొనసాగాలని ఆకాంక్షించారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా ఈ కార్యక్రమాలు జరగలేదని, మళ్లీ ఇప్పుడు సభ్యులందరూ కలిసి సత్యనారాయణవ్రతంతో పాటు కార్తిక వనభోజనాలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నట్లు తెలిపారు. వనభోజనాల్లో భాగంగా ఓ చిన్నారి పుట్టినరోజుతో పాటు, రెండు జంటలు తమ పెళ్లి రోజుని సభ్యులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలుగువారితో కలిసి ఆనందంగా కార్తిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించుకోవడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని పలువురు తెలిపారు.



# కువైట్‌లో కార్తీకమాస వనభోజనాలు


కువైట్‌లో తెలుగు కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల యాభై తెలుగు కుటుంబాలు పాల్గొన్నాయి. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు విచ్చేసిన పెద్దలు, పిల్లలు అంతా అల్పాహారం సేవించి, ఆనందోత్సవాల నడుమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం 10.00 గంటల నుండి పిల్లలు, పెద్దలు , జంటలు అందరు ఆటపాటలలో ఉత్సాహంగా గడిపేందుకు వీలుగా తెలుగు కళాసమితి కార్యవర్గం విన్నూత్నమైన గేమ్స్‌ను అద్భుతంగా డిజైన్ చేసింది. బాల్ వాకింగ్, బాల్ పాసింగ్ ,స్క్విడ్ గేమ్, సింగల్ లెగ్ రేస్, త్రో బాల్, కోకో, డాడ్జ్ బాల్, మ్యూజికల్ చైర్స్, వన్ మినిట్ గేమ్, బ్యాంగిల్స్, స్ట్రాస్, మాల్ విత్ మ్యూజిక్, వాలీ బాల్, క్రికెట్, టగ్ అఫ్ వార్ వంటి అన్ని ఆటల్లోనూ అక్కడి వారు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. తెలుగు కళాసమితి కార్యవర్గం కమిటీని ఆహ్వానిస్తూ వారి సేవలను కొనియాడారు. హౌసీ, లక్కీ డిప్ కార్యక్రమాల్లో పిన్న, పెద్ద ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకున్నారు. కార్యవర్గం కువైట్ లో తెలుగు కళాసమితి కి చిరకాలంగా పలు సేవలందించిన వారితో బహుమతులను విజేతలకు అందించారు. తెలుగు కళాసమితి కార్యవర్గ అధ్యక్షులు శ్రీ సాయి సుబ్బారావు గారు, మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ వత్స గారు మాట్లాడుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన కమిటీ సభ్యులకు, లేడీస్ వింగ్, వాలంటీర్స్, ఎలక్షన్ కమిటి, ఆటపాటలతో అలరించిన పిల్లలకు, పెద్దలకు, అక్కడకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి తమ అభినందనలను ధన్యవాదములను తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.






# తానా పుస్తక మహోద్యమం

డాలస్ టెక్సస్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తానా ప్రపంచ సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో "పుస్తక మహోద్యమం" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. పుస్తకాలను కొని బహుమతులు గా ఇచ్చే సంప్రదాయాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా పిల్లలకు చిన్నప్పటినుండే పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించేలా వారికి పుస్తకాలను పరిచయం చెయ్యాలనే ఉద్దేశంతో 'పాతికవేల పుస్తకాలు పాఠకుల చేతుల్లోకి' అనే నినాదంతో ప్రారంభించిన ఈ అక్షర యజ్ఞానికి విశేష స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది పిల్లలకు తానా బృంద సభ్యులు బాల సాహిత్యం పుస్తకాలను, పెద్దలకు ఉపయోగ పడే అనేక పుస్తకాలను పెద్దలకు బహుమతులుగా అందించారు. ఎం.వి.ఎల్ ప్రసాద్, డా. సుధా కలవగుంట, డా. ఊరిమిండి నరసింహారెడ్డి, డా. గన్నవరపు నరసింహమూర్తి, డా. పూదూర్ జగదీశ్వరన్, టాంటెక్స్ అధ్యక్షులు లక్ష్మి పాలేటి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, స్వర్ణ అట్లూరి, డా. సత్యం ఉపద్రష్ట, లోకేష్ నాయుడు, పరమేష్ దేవినేని, సాంబయ్య దొడ్డ, శ్రీకాంత్ పోలవరపు, వెంకట ప్రమోద్, రాజేష్ అడుసుమిల్లి, మురళి వెన్నం, మధుమతి వైశ్యరాజు, కళ్యాణి తాడిమేటి, వీర లెనిన్, సురేష్ కాజ, లెనిన్ వేముల, సురేష్ మండువ, బసవి ఆయులూరి, వెంకట్ తాడిబోయిన మొదలైన పలువురు పురప్రముఖులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రిలీజ్‌కు రెడీగా పాన్ ఇండియా మూవీస్



కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు థియేటర్ వరకు కదిలి వస్తారని అఖండ సినిమా నిరూపించడంతో చిన్న చిత్రాల నుంచి భారీ బడ్జెట్ చిత్రాలు బాక్సాఫీస్ బరిలో దూకుతున్నాయి. డిసెంబర్, జనవరి నెలల్లో ప్రధానంగా రిలీజ్ అయ్యే సినిమాలు చాలానే ఉన్నాయి. క్యూలో పెద్ద సినిమాలే ఉన్నాయి.. వీటిలో అల్లు అర్జున్ నటించిన పుష్ప, ప్రభాస్ నటిస్తున్న రాధేశ్యామ్.. రామ్ చరణ్, ఎన్టీఆర్ నటిస్తున్న ట్రిపుల్ ఆర్.. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ తో పాటు.. వరుణ్ తేజ్ నటించిన గని కూడా ఉన్నాయి..

పుష్ప

ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం పుష్ప. సుకుమార్- అల్లు అర్జున్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమా తొలి భాగం పుష్ప: ది రైజ్ డిసెంబర్ 17న రిలీజ్ అవుతోంది. అనసూయ, సునీల్, ఫహద్ ఫాజిల్ ముఖ్యపాత్రలు పోషించారు. టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత ఊ అంటావా మావా.. అనే ఐటం సాంగ్‌లో ఆడిపాడింది. ఈ పాన్ ఇండియా మూవీ ఐదు భాషల్లో విడుదలవుతోంది.

గని

సాయి మంజ్రేకర్, వరుణ్ తేజ్, నవీన్ చంద్ర ప్రధానంగా నటిస్తున్న డ్రామా ఓరియంటెడ్ ఫిల్మ్ ఇది. కిరణ్ కొర్రపాటి డైరెక్ట్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా గురించి చాలా కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ఈ మధ్యనే టీజర్ కూడా రిలీజ్ చేశారు. డిసెంబర్ 24న ఇండియన్ థియేటర్లలో రిలీజ్ కానున్నట్టు తెలుస్తోంది.

భీమ్లా నాయక్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా పాటలు అదరగొడుతున్నాయి. జనవరి 12 న్యూ పోస్టర్ రివీల్ తో దీని డేట్ కన్ఫామ్ చేశారు.

ఆర్ఆర్ఆర్

దర్శక ధీరుడు రాజమౌళి, జూ. ఎన్టీఆర్, రామ్ చరణ్‌లు ప్రధాన పాత్రలో తెరకెక్కించిన ప్రతిష్ఠాత్మక చిత్రం ఆర్ఆర్ఆర్. ఈ మూవీ వచ్చే ఏడాది జనవరి 7న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో పాటు సముద్ర ఖని, అలియా భట్, శ్రియ, ఒలివియా మోరీస్‌ల నటిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం , సెంథిల్ కుమార్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఈ మూవీ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ అన్ని భాషల్లోనూ ప్రమోషన్స్ లో బిజీబిజీగా ఉంది.






# వరుస సినిమాలతో ప్రభాస్ ఫుల్ బిజీ

టాలీవుడ్‌లోనేకాదు, బాలీవుడ్‌లో కూడా బాహుబలితో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్‌గా పేరు తెచ్చుకున్న రెబల్‌స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీ అయిపోయారు. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ పాన్ ఇండియా స్థాయిలో, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నాయి. ప్రభాస్ నటించిన 'రాధేశ్యామ్' జనవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే విడుదలైన పాటకు మంచి స్పందన వచ్చి, సినిమాపై అంచనాలు పెంచింది. రెబల్ స్టార్ ప్రభాస్, పూజా హెగ్డే జంటగా నటిస్తున్న ఈ రాధే శ్యాం చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమ-ర్పణలో రాధాకృష్ణ డైరెక్ట్ చేస్తున్నాడు. భారీ బడ్జెట్ మూవీగా యూవీ క్రియేషన్స్, టీసిరీస్ బ్యానర్లపై భూషణ్ కుమార్, వంశీ, ప్రమోద్, ప్రసీద సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రాధేశ్యామ్ నుంచి హిందీ సెకండ్ సింగిల్ 'సోచ్ లియా' సాంగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ పాటలో ప్రభాస్, పూజా హెగ్డేల మధ్య ఎమోషనల్ బాండ్ చూపించారు. డిసెంబర్ 8న ఫుల్ సాంగ్ ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

తెలుగు,హిందీతోపాటు దక్షిణాది బాషాల్లో సినిమా రిలీజ్ కానుంది. ఇకపోతే ప్రభాస్ నటిస్తున్న మరోక చిత్రం 'ప్రాజెక్ట్ కె' షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రానికి మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో బాలివుడ్ నటులు అమితాబ్ బచ్చన్, దీపికా పడుకునె నటిస్తున్నారు. షూటింగ్‌లో పాల్గొనేందుకు దీపికా హైదరాబాద్ చేరుకున్నట్టు చిత్ర బృందం తెలిపింది. సైన్స్ ఫిక్షన్ కథతో రూపొందు తున్న 'ప్రాజెక్ట్ కె' చిత్రం షూటింగ్ కొంతకాలం క్రితమే మొదలైంది. అమితాబ్ పాల్గొన్న కీలక సన్నివేశాలు చిత్రీకరించిన విషయం తెలిసిందే. మరో రెండు రోజుల్లో ప్రభాస్ షూట్ తో జాయిన్ అవుతారు అని తెలిసింది. ప్రభాస్ 'రాధేశ్యామ్ షూటింగ్ పూర్తచేశారు. 'ఆదిపురుష్', 'సలార్ షూటింగ్‌లో సైతం పాల్గొంటున్నారు. ఇంకా పేరు నిర్ణయం కానీ, ప్రాజెక్ట్ కె పేరుతో రూపొందుతున్న నాగ్ అశ్విన్ చిత్రంలో సైతం పాల్గొంటుండడం విశేషం. ఇంకా ఆయన నుండి 'స్పిరిట్ ' సినిమా ప్రకటన కూడా వచ్చింది.

# తెలుగు, తమిళ చిత్రాల్లో బుట్టబొమ్మకు మంచి డిమాండ్

టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌లలో పేరు తెచ్చుకున్న పూజాహెగ్డే ఇప్పుడు తమిళ చిత్రాల్లో కూడా నటిస్తూ బహుభాషా నటిగా పేరు తెచ్చుకుంది. ఆమెకు ఇప్పుడు టాలీవుడ్‌తోపాటు, కోలీవుడ్ కూడా బ్రహ్మరథం పడుతోంది. ఒక లైలా కోసం' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన పూజాహెగ్డే స్టార్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది. స్టార్ హీరోలకు ఏకైక ఛాయిస్ గా మారిన బుట్టబొమ్మ.. తెలుగుతో పాటుగా తమిళ హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. అమ్మడి చేతిలో ఉన్నన్ని ప్రాజెక్ట్స్ మరే ఇతర హీరోయిన్ కు లేవంటేనే ప్రస్తుతం ఆమె క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలే 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమాతో మరో బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది పూజా. అలానే రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో ప్రభాస్ తో కలిసి చేసిన 'రాధే శ్యామ్' మూవీ రిలీజ్ కు రెడీ అయింది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ పీరియాడికల్ లవ్ డ్రామాని వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో చిరంజీవి - రామ్ చరణ్ కలసి చేస్తున్న 'ఆచార్య' చిత్రంలో పూజా హెగ్డే కీలక పాత్ర పోషించింది. ఇందులో అమ్మడు చెర్రీకి జోడీగా కనిపించనుంది. ఇదే క్రమంలో తెలుగులో మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటించే అవకాశం కొట్టేసింది. 'మహర్షి' సినిమాలో మహేష్ బాబుతో రొమాన్స్ చేసిన పూజా హెగ్డే.. మరోసారి సూపర్ స్టార్ తో జత కట్టే అవకాశాన్ని దక్కించుకుంది.

త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మహేష్ చేస్తున్న చిత్రంలో ఈ బ్యూటీనే హీరోయిన్ గా ఫైనలైజ్ చేశారు. త్రివిక్రమ్ తో కలసి పూజా చేస్తున్న మూడో సినిమా ఇది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇక పవన్ కళ్యాణ్ - హరీష్ శంకర్ కాంబోలో రూపొందనున్న 'భవదీయుడు భగత్ సింగ్' సినిమాలో పూజానే హీరోయిన్ గా తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. తమిళ్ లో విజయ్ సరసన 'బీస్ట్' అనే సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది పూజా. తన డెబ్యూ మూవీ 'మాస్క్' తర్వాత ఈ బ్యూటీ చేస్తున్న రెండో కోలీవుడ్ సినిమా ఇది. దీంతో పాటుగా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. అలానే బాలీవుడ్ లో కూడా ఈ భామ వరుస సినిమాలు కమిట్ అవుతోంది. రణవీర్ సింగ్ - డైరెక్టర్ రోహిత్ శెట్టి కాంబోలో వస్తున్న 'సర్కస్' సినిమాలో పూజా హీరోయిన్ గా నటిస్తోంది. ఇదే క్రమంలో సల్మాన్ ఖాన్ - అక్షయ్ కుమార్ లతో సినిమాలు చేస్తోంది. అంతేకాదు అమితాబ్ బచ్చన్ తో కలసి ఓ మూవీలో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఇలా భాషతో సంబంధం లేకుండా.. స్టార్ హీరో కుర్ర హీరోలనే తేడా లేకుండా దూసుకుపోతోంది పూజాహెగ్డే.






## సమూహ కొత్త వెంచర్

# సమూహ ఫార్మా ఎవెన్యూ






రియల్ ఎస్టేట్‌రంగంలో తనదైన శైలిలో ప్రాజెక్టులను నిర్మిస్తూ కస్టమర్ల నమ్మకాలను అందుకుంటున్న సమూహ ప్రాజెక్టు ఎన్నో ప్రాజెక్టులను చేపట్టిన సంగతి తెలిసిందే. తన ప్రాజెక్టులను ఫార్మాసిటీ వద్ద నిర్మిస్తుండటంతో అక్కడ బాగా డిమాండ్ ఏర్పడింది. ఫార్మాసిటీ రాకతో పరిసర ప్రాంతాల్లోని భూములకు బాగా డిమాండ్ పెరిగింది. రియల్ ఎస్టేట్ రంగంలో 16 సంవత్సరాలకుపైగా ఎంతో అనుభవం ఉన్న మల్లిఖార్జున్ కుర్రా ఈ సంస్థకు ఎండిగా ఉన్నారు. నిర్మాణానికి అనువైన భూమిని గుర్తించడంలోనూ, ప్రాజెక్టు ఫండింగ్, ప్రాజెక్టు డిజైనింగ్, సేల్స్ వంటి రంగాల్లో వివిధ ప్రాజెక్టుల్లో పనిచేసిన అనుభవం ఉన్న మల్లిఖార్జున్ కుర్రా తాము చేపట్టిన ప్రతి ప్రాజెక్టును సక్సెస్ అయ్యేలా చూస్తున్నారు. వివిధ అవార్డులను అందుకున్న మల్లిఖార్జున్ కుర్రా తాజాగా మరో ప్రాజెక్టును చేపట్టారు. సమూహ ఫార్మా ఎవెన్యూ పేరుతో ప్లాట్ల విక్రయాలను చేపట్టారు.


### సమూహ ఫార్మా ఎవెన్యూ

రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఈ ప్రాజెక్టు ఉంది. 300 మీటర్ల దూరంలోనే ఫార్మసిటీ వస్తోంది. ఇక్కడ దాదాపు 124 ప్లాట్లు ఉన్నాయి. ఇతర వివరాలకు కంపెనీ వెబ్‌సైట్‌ను లేదా బ్రోచర్‌ను చూడవచ్చు.
info@samoohaprojects.com
Call us 040-4261 3261
Visit us Plot.no.18,Flat No.301,
Srinidhi Nest Apartment,
Beside SBI bank, Whitefields,
Kondapur, Hyderabad - 500084.

# త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నుంచి ఇన్‌లాండ్ ప్రాజెక్టు




రియల్ ఎస్టేట్ రంగంలో విజయాలను అందుకున్న కంపెనీల్లో ఒకటిగా త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ నిలిచింది. తాను చేపిట్టన ప్రతి ప్రాజెక్టులో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, మ‌రోవైపు అనుకున్న సమయానికి దానిని పూర్తి చేసి కస్టమర్ల నమ్మకాన్ని నిలబెడుతూ విజయాలను సంస్థ అందుకుంటోంది. ప్రాజెక్టు చేపట్టినప్పటి నుంచి, దానిని పూర్తి చేసేవరకు ప్రణాళికతో పనిచేయడం ద్వారా అనతికాలంలోనే ప్రాజెక్టులను కంపెనీ పూర్తి చేస్తోంది. చిన్న నివాస సముదాయమైనా, పెద్ద టౌన్‌షిప్ నిర్మాణమైనా నాణ్యతతో అందించడమే తమకు ముఖ్యమని కంపెనీ చెబుతోంది.







త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రస్తుతం వివిధ ప్రాజెక్టులను చేపట్టింది. ఇన్‌లాండ్ పేరుతో ఫామ్‌లాండ్ అమ్మకాలను కూడా త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభించింది. దీనికి సంబంధించిన వివరాలకోసం ఫ్లయర్‌ను చూడండి.

త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రస్తుతం వివిధ ప్రాజెక్టులను చేపట్టింది. అందులో త్రిపుర ల్యాండ్‌మార్క్ 3, గ్రీన్ అల్ఫా, త్రిపుర గ్యాలక్సీ ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే చాలామంది కస్టమర్లు ఈ ప్రాజెక్టులపై మోజు చూపించి కొనుగోలు చేశారు. ఈ కంపెనీకి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకోసం కంపెనీ వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

https://tripuraconstructions.com/ongoing-projects/
Office Address: Laxmiganapthi Nilayam, Rd#76, Above Bank Of India, Opp - Film Chamber Office, Film Nagar, Hyderabad.
sales@tripuraconstructions.com

*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens-2

## Farms & Resorts @ Kolanupaka

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony,
LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**

Surabhi Gardens 1 & 2
### Project Highlights
- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights
- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges



RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

Toll-Free: **767-100-4000**

NCC Urban

READY TO MOVE-IN




## Enjoy Our Extended Special Offer
## New Blocks - 7 & 12

**PAY LITTLE**
**10% NOW**

**AVAIL MAX**
**80% LOAN**

**COMPLETE PAY**
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

# NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

- 3 & 4 BHK Luxury Units
- All Premium Facilities
- Excellent Lobbies Wide Corridors
- Spacious Floor Plans
- Lush Greens
- Clubhouse with Amenities

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

## Premium Confominiums of
## 4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia
@ GACHIBOWLI

ONLY FEW UNITS AVAILABLE



Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**
saleshyd@nccurban.com | www.nccurban.com

Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi